# రాయలసీమ జానపద ప్రదర్శన కళలు

-- డా. చిగిచర్ల కృష్ణారెడ్డి



పత్ర సమర్పణ చేస్తున్న డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి

1. ప్రార్థన
2. పరిచయం
3. జానపద విజ్ఞానం - కళలు
4. జానపద నృత్యం - నిర్వచనం
5. రాయల సీమ జాన పద కళలు - వర్గీకరణ
    1. వ్యష్టి నృత్యాలు
    2. కథా గానాలు
    3. సమిష్టి నృత్యాలు
    4. వీధి నాటకాలు
    5. స్త్రీల కళారూపాలు
    6. జంతువులాటలు
    7. బొమ్మలాటలు
    8. ఇతరాలు
6. కర్నూలు జిల్లా ప్రత్యేక జానపద కళారూపం - గొరవయ్యలు
7. కడప జిల్లా ప్రత్యేక జానపద కళారూపం -చెక్కభజన
8. చిత్తూరు జిల్లా ప్రత్యేక జానపద కళారూపం - వీధి నాటకం
9. అనంతపురం జిల్లా ప్రత్యేక జానపద కళారూపం - ఉరుములు
10. మంగళం

1. ప్రార్థన :-

యిద్దినీదె బుద్దినీదె గానన్నాయిక
యిగ్గనేశ్వరు డందురు సామి గానన్నాయిక ॥గాన॥
సదువునీదె సామునీదె గానన్నాయిక
సారస్వతినీకు దండము గానన్నాయిక ॥గాన॥
------------(కోలాటం - గననాయక కోపు)
శివశివ మూర్తివి- గననాత
నువు శివుని కుమారుడవు గననాత
బాపని వారు మిమ్ము గొలువ- గననాత
---------------- (సెలకట్టి- కోలాటం)
యిందురా గననాయక వందనం బిగొదేవా
వందనం బిదిగోదేవా
యిప్ప పూవలతోడానిన్ను పూజచేతుమురో దేవా
పూజచేతుమురో దేవా
మల్లె పూలతోడాన్ను పూజ చేతుమురో దేవా
(ఆది అడుగు- చెక్కభజన)
-------------

2. పరిచయం :-

పరమాణువు నుండి బ్రహ్మాండం వరకు అన్నింటిని తెలిపేది మన భారతీయ సంస్కృతి. మానవులంతా ఒక జాతికి చెందిన వారని పెద్దలు తెలిపారు. ఋగ్వేద, అధర్వణ వేదాలలో మానవులంతా కలిసిమెలసి జీవించాలి. సహజీవనం